


విపత్తుల నిర్వహణకు సంసిద్ధం : కలెక్టర్


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 06 జులై , 2025 | పేజీలు : 06


# మెట్ట నార్లు సిద్ధం!

## ఖరీఫ్ సాగుపై ఆశల పల్లకిలో అన్నదాతలు : సన్నాల సాగుకే మొగ్గు...



**ప్రజాపక్షం/హాలియా:** ఖరీఫ్ వరి నారు మడులను సిద్ధం చేసే పనిలో అన్నదాతలు నిమగ్నమయ్యారు. కార్తెల బలం చూసి వరి నార్లు పోసే రైతులు ఆరుద్ర కార్తెలో నార్లు పోస్తే దిగుబడి బాగా వస్తుందని నమ్మే రైతులు గత రెండు రోజులుగా వరి నారుమడులను సిద్ధం చేస్తున్నారు. ఎగువన ఉన్న శ్రీశైలానికి వరద నీరు వస్తుండటంతో రైతులు సాగర్ డ్యాంకు కూడా నీరు వస్తుందనే నమ్మకంతో మెట్టనార్లు సిద్ధం చేసే పనిలో ఉన్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టులో ఇప్పటికే సుమారు 40శాతం పైగా రైతులు మెట్టవరి నార్లు సిద్ధం చేసుకుంటున్నారు. నాగార్జునసాగర్ మొదటి జోన్ పరిధిలో సుమారు 5 లక్షల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది. ఇందులో ఎత్తిపోతల పథకాలు కూడా ఉన్నాయి. అయితే ఆయకట్టులో ఎక్కువ మంది రైతులు సన్నాల సాగుకే మొగ్గు చూపుతుండడం విశేషం. ఈ కారణంగా సాగర్ ఆయకట్టులో బిపిటి సాగు పెద్ద ఎత్తున తగ్గిపోతున్న తీరు ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అయితే ఖరీఫ్ సీజన్లో సన్నాళ్లకు మంచి డిమాండ్ వస్తుండటంతో రైతులు వీటి సాగుపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. బిపిటి కనీస మద్దతు ధర వచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులు వాటి సాగుకు అంతగా ఆసక్తి చూపకపోవడం గమనార్హం. అయితే సన్నాలు సాగు చేసిన రైతులకు బోనస్ ఇస్తాం అంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వాటి విడుదలలో చేస్తున్న జాప్యం జరుగుతుందని రైతులు వాపోతున్నారు. అయితే సన్నాలను ప్రోత్సహిస్తే అవి తిరిగి అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడతాయని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుంది. బోనస్ రైతులకు అందించడంలో కాసింత ఆలస్యమైనా రైతులు మాత్రం సన్నాలనే సాగుచేస్తూ అవి వస్తాయనే ఆశతో సాగులో నిమగ్నం అవుతుండటం కొసమెరుపు.



# బిసి రిజర్వేషన్ల అమలుకు ఐక్యంగా ఉద్యమిద్దాం

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల లో 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవడానికి బీసీలందరూ ఐక్యంగా ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.శనివారం పట్టణంలోని యాదవ భవనంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేండ్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కుల గణనను సాధించుకున్నట్లు బీసీలు 42 శాతం రిజర్వేషన్లను కూడా సాధించుకోవడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి,బిఆర్ఎస్ నాయకులు పంకజ్ యాదవ్ ,టిడిపి నాయకులు ఎల్వి యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ,ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు సత్యనారాయణ,వంగూరు నారాయణ యాదవ్,,పందుల సైదులు,మాధగోని బిక్షపతి గౌడ్,పొట్టబత్తుల సత్యనారాయణ, చిరబోయిన బాలాజీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ( నకిరేకల్ ):** ప్రభుత్వ ఆస్పత్రులలో కనీస సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తే విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ కొనసాగుతుందనీ పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ తెలిపారు.పివైఎల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం నకిరేకల్ పట్టణ కేంద్రంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని, సీజనల్ వ్యాధులు ప్రబలి గ్రామాలు దళిత వాడల ప్రజలు తీవ్ర విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా ,రోగాలతో పేద ప్రజలు గోస పడుతున్నారనీ అన్నారు ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు లేవని. ఖాళీగా ఉన్న డాక్టర్స్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో రోగులకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాలని గుండె బ్రెయిన్ లివర్ కిడ్నీ లంగ్స్ లాంటి తదితర జబ్బులకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోపివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చారి, ఉపాధ్యక్షులు చెరుకు సైదులు, సహాయ కార్యదర్శి బండారు వెంకన్న, సభ్యులు గంగరబోయిన ఆంజనేయులు, నరసయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన వారాహి నవరాత్రి ఉత్సవాలు

**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ మహదేవ నామేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన వారాహి దేవాలయంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం రాత్రితో ముగిసినట్లు దేవాలయ అర్చకులు మునగలేటి సంతోష్‌శర్మ తెలిపారు. జూన్ 26 నుంచి ఈనెల 4వ తేదీ వరకు ప్రతి రోజు అమ్మవారికి అభిషేకం, మహిళ భక్తులచే కుంకుమ పూజలు నిర్వహించామన్నారు. శుక్రవారం సాయంత్రం వారాహి హోమం నిర్వహించిన అనంతరం పూర్ణ హుతి, ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించామన్నారు. హైద్రాబాద్, విజయవాడ, ఖమ్మం, వైరా, మిర్యాలగూడెం, నల్లగొండ పాటు దూర ప్రాంతాల నుంచి ఉత్సవాలకు భక్తులు హాజరైనట్లు తెలిపారు.



# రైతుల పొలాలకు దారి



**ప్రజాపక్షం/డిండి:** రైతులకు పొలాలకు సంబంధించి దారి విడిచేందుకు ప్రభుత్వ స్థలాన్ని పక్క పొలం రైతులు విడవకపోవడంతో డిండి మండలంలోని జాల్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తతండాకు చెందిన సంబందిత పొలాల రైతులు తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో విచారణ నిర్వహించిన అనంతరం శనివారం తహశీల్దార్ ఆంజనేయులు రైతుల పొలాలకు ఇబ్బంది కలగకుండా బాటను విడవాల్సిందే అని ఈసందర్భంగా బాటకు అడ్డంగా పెట్టిన రాళ్లను తొలగించి, రైతులకు బాటను పునరుద్ధరించారు. ప్రభుత్వ భూములను ఎవరు స్వాధీనపర్చుకున్నా చట్టపరమైన చర్యలుంటాయని తెలిపారు. గతంలో పొలాలకు ఉన్న బాటలు ఎవరు కూడా అక్రమించినా, బాటలను మూసివేసినా ఉపేక్షించేది లేదన్నారు. ఆర్ఐ వెంకట్, ఎస్ఐ రాజు సిబ్బంది పాల్గొ



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**ప్రజాపక్షం/నూతన్‌కల్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను, ఫార్మసి రూమ్, వ్యాక్సిన్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో జరుగుతున్న రోటిన్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాంను పరిశీలించారు. వైద్యాధికారులు, సిబ్బంది గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, వర్షపు నీరు నిల్వకుండా జాగ్రత్తలు పాటించి, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఆయన వెంట డాక్టర్ సందీప్‌కుమార్, హెచ్‌వి నాగేష్ ఉన్నారు.

## జనతారెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నూతన్‌కల్:** జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యాస జనతారెడ్డి జన్మదిన వేడుకలను అశోక్ చక్రవర్తి పౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసతిగృహంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అశోక్ చక్రవర్తి పౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ మాట్లాడుతూ జనతారెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంటి గంగయ్య, బొల్లు సైదులు, మూడ్ మోహన్‌నాయక్, లావణ్య, శ్రీధర్, ఇరుగు కృష్ణ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల అవకతవలపై విచారణ చేయాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కాంగ్రెస్ నాయకుల చేతికి వెళ్లడానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు రాచకొండ గిరి మాట్లాడుతూ ప్రభుత్వ సొమ్ముతో ఇచ్చే ఇళ్ల పట్టాల పంపిణీ ప్రభుత్వ అధికారులు చేయలేరా, అధికారులు ఏం చేస్తున్నారు. అని అధికార పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి చేయడానికి పరోక్షంగా అధికారులు సహకరిస్తున్నారని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసిడింగ్ కాపీలు కాంగ్రెస్ నాయకుల చేతికి ఎలా వెళతాయని నిలదీశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు సోమనబోయిన లింగుస్వామి, వలిగొండ యాదయ్య, కొప్పు రామకృష్ణ, మందుగుల సాయి, చిలువేరు శేఖర్, గుండమల్ల రమేష్, కిరణ్ పాల్గొన్నారు.



# పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలన్నింటిని విడుదల చేయాలని కోరుతూ సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని శనివారం ఆయన నివాసంలో కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కోర్సు పూర్తయినా విద్యార్థులు ఒరిజినల్ ధృవపత్రాల కోసం కళాశాలలకు వెళ్తే పూర్తి ఫీజులు చెల్లిస్తేనే ఒరిజినల్ ధృవపత్రాలు ఇస్తామని కళాశాల యాజమాన్యాలు చెబుతున్నాయని అన్నారు. రూ.2వేల కోట్లకు టోకెన్లు ఇచ్చి మరీ నిధులు విడుదల చేయకపోవడం సరికాదన్నారు. బలహీనవర్గాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోని ఫీజు రియంబర్స్‌మెంట్ మొత్తాన్ని చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# పరంపర వైద్య మహాసంఘం రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శిగా పండిట్ శ్రీనివాస్ గురూజీ




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పరంపర వైద్య మహాసంఘం రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శిగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు బోధిధర్మ ఆయుర్వేదిక్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ పండిట్ శ్రీనివాస్ గురూజీని నియమించినట్లు పరంపర వైద్య మహా సంఘం గౌరవ అధ్యక్షుడు సజ్జన రమేష్ ప్రకటించారు. శనివారం యాదగిరిగుట్టలో జరిగిన పారంపర్య వైద్య మహాసంఘం రాష్ట్ర సమావేశంలో ఈ మేరకు నియామకపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పండిట్ శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన గౌరవ అధ్యక్షుడు సజ్జన రమేష్, అధ్యక్షుడు మహర్షి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామంచి శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత మంచి బాధ్యతను తనకు ఇచ్చినందుకు సంఘం కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ సంఘం గౌరవాన్ని పెంచుతూ చట్టబద్ధత కోసం అనేక కార్యక్రమాలను అందరి సహకారంతో చేస్తానని సంఘం అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కోశాధికారి దుర్గాదేవి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మినా కళాశాలపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని మినా మహిళ ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి శనివారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం మునగాల మండలం నారాయణగూడకు చెందిన కొలుకులపల్లి అఖిల తల్లి రోజు వారి కూలీ పనికి వెళ్లింది. అఖిల ఇంటి దగ్గర ఒక్కతే ఉంటే అఖిలను బలవంతం పెట్టి వారి ఇంటి దగ్గరికి ఆర్‌కెడిరెడ్డి, ఆస్మా, పూజా అనే వారు వెళ్లి ఆమె సర్టిఫికెట్లు తీసుకోని వెళ్లారు. సర్టిఫికెట్లు ఇవ్వాలని గత రెండు, మూడు రోజులుగా కళాశాల చైర్మన్ మహమూబద్‌అలీ కాళ్ల మీద పడినా కనికరం లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి కళాశాల చైర్మన్ మహమూద్‌అలీపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్ ఉన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని కేశ్య తండా నుండి రామునిగుండ్ల తండా కు వెళ్ళే దారిలో గుట్ట చాటున కొంత మంది పేకాట ఆడుతున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారంతో దాడి చేసి ఐదుగురిని ఎస్ఐ అజ్మీర రమేష్ అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ. 31వేల నగదు, ఐదు సెల్ ఫోన్లు, మూడు బైకులు, రెండు సెట్ల పేకాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పరారీలో ఉన్న మరో నలుగురిని త్వరలో పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన రతన్‌సింగ్‌నాయక్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రాంచంద్రరావును కలిసినట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు బానావత్ రతన్‌సింగ్‌నాయక్ తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దినదినాభివృద్ధి చెందుతున్న బీజేపీ పార్టీ రాంచందర్ నాయకత్వంలో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాంచందర్‌రావును హైద్రాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన అన్నారు.



## చేతిసంచిని తప్పక తీసుకెళ్లాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ప్రతి ఒక్కరు ఇంటి నుండి బయటకు నిత్యావసర సరుకులకు వెళ్లేటప్పుడు చేతి సంచిని తీసుకెళ్లాలని గ్రీన్‌క్లబ్ ట్రస్టు అధ్యక్షులు ముప్పారపు నరేందర్ అన్నారు. శనివారం గ్రీన్ క్లబ్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవ వారోత్సవాల సందర్భంగా విద్యానికేతన్ పాఠశాలలో ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలు సురక్షితంగా ఉండాలంటే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా ప్రతి ఒక్కరు తిరస్కరించాలన్నారు. అనంతరం విద్యార్థులకు చేతి సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌క్లబ్ ట్రస్టు సలహాదారుడు శశిధర్, ప్రధాన కార్యదర్శి తోట కిరణ్, కోశాధికారి ఉప్పల శ్రావణ్, మీలా మహదేవ్, కక్కిరేణి చంద్రశేఖర్, బహురోజు ఉపేంద్రచారి, పాలవెల్లి రమేష్; పివి లక్ష్మి నారాయణ, తోట సత్యనారాయణ, వనమాల వెంకటేశ్వర్లు, సోమా సురేష్, సంపత్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందన



**ప్రజాపక్షం/కోదాడ:** పిఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటి బాసరలో సీట్లు సాధించినట్లు మండల విద్యాధికారి సలీంషరీఫ్ తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఒకే పాఠశాలలో చదివి ఇద్దరికి ట్రిపుల్ ఐటి బాసరలో సిట్లు రావడం గర్వకారణమన్నారు. పదవ తరగతి ఫలితాలలో జిల్లా టాఫర్‌గా ప్రతిభ కనబర్చిన తాళ్లురి రేఖశ్రీ, కె.నరేంద్ర విద్యార్థులు ఐఐటిలో సీటు సాధించడం అభినందించారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని పట్టుదలతో చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మార్కండేయ, ఉపాధ్యాయులు లింగయ్య, శ్రీనివాసరెడ్డి, పాండురంగాచారి, ఖాజామియా, వేణు, దేవరాజ్, జానకిరామ్, బడుగులసైదులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అమ్మకాలు

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సూర్యాపేట మున్సిపాలిటిలోని బీబీ గూడెంలో ఉన్న శ్రీచైతన్య సిబిఎస్ఇ ప్రైవెట్ పాఠశాల యాజమాన్యం నిబంధలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతుండగా శనివారం బిసి సంక్షేమసంఘం రాష్ట్ర నాయకులు వావిళ్ల రమేష్‌గౌడ్, లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యరాజునాయక్, బిసి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు మహేష్‌చారి లు పట్టుకున్నారు. అనంతరం డిఈవో, ఎంఇవోలకు సమాచారం అందించగా తమకు అప్పనల్ హాలిడే అందుబాటులో లేమని చెప్పారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్య సంస్థలను వ్యాపార సంస్థలుగా చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు చర్యలు తీసుకోకుంటే తమ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.



# బాసర ఐఐఐటికి ఎంపికైన జడ్‌పి విద్యార్థిని స్పందన



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** 2025 పదవ తరగతి ఫలితాలలో 561 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బొడ్డుపల్లి స్పందన బాసర ఐఐఐటికి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయు లు, తోటి విద్యార్థులు బొడ్డుపల్లి స్పందనను అభినందించారు. అనంతరం స్పందన మాట్లాడుతూ జీవితం లో ఐఏఎస్ సాధించడమే తన లక్ష్యం అని పేర్కొన్నది.

# దేశపాండ్య బాలయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేశపాండ్య బాలయ్య అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గొల్లగూడెం చేరుకొని బాలయ్య మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాలలతో నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఆషాఢం ఉత్సవాల్లో మెహందీ సంబరాలు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని ములకలపల్లి గ్రామంలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం ఆశాడం ఉత్సవాల్లో భాగంగా మెహందీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మెహందీతో అలంకరించుకొని సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు దైనందిక కార్యక్రమాల్లో కూడా ప్రావీణ్యం కలిగి ఉండాలనే ఉద్దేశ్యం తో ఇలాంటి కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరి, శైలజ, లావణ్య, కల్పన, శిరీష, స్వీటీ, కవిత, నవనీత, రమలీల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# పెండింగ్ పింఛన్లను మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** పెండింగ్‌లో ఉన్న పెన్షన్లను మంజూరు చేయాలని ఎస్పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 43.02 లక్షల మంది వికలాంగులు జీవిస్తున్నారని వీరిలో 24.85లక్షల మంది చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని, పెన్షన్లు మంజూరు చేయకపోవడంతో వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, రాజస్తాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఇప్పటికే అలాంటి చట్టాలు అమల్లో ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే చట్టం చేసి వికలాంగుల రాజకీయ హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్పీఆర్‌డీ మండల కార్యదర్శి గిరికల లింగస్వామి, మండల ఉపాధ్యక్షుడు నాగు నరసింహా, మండల సహాయ కార్యదర్శి పున్న శ్రీధర్, జినుక లావణ్య, మోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దాసరి కార్తీక్ రెడ్డి పథకాల సాధింపులో దిట్ట



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండలంలోని తేర్యాలకు చెందిన దాసరి ఎల్లారెడ్డి అరుణ దంపతుల ముద్దు బిడ్డ దాసరి కార్తీక్ రెడ్డి చదువులతో పాటు ఆట పాట విలు విద్యలలో దిట్ట అని పేరు సంపాదించారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ షూటింగ్ రేంజ్ వేదికగా జరిగిన 11వ తెలంగాణ షూటింగ్ చాంపియన్షిప్లో వెండి పథకం సాధించి నల్లగొండ ఎం పి కుందూరు రఘువీరారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.50 మీటర్ల రైఫిల్ షూటింగ్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరుస్తూ రెండో స్థానంలో నిలిచాడు. దాదాపు పదిహేను రోజుల పాటు జరిగిన ఈ పోటీలో 1200 మంది యువ షూటర్లు పోటీపడ్డారు అందులో కార్తీక్ రెడ్డి 50 మీటర్ల రైఫిల్ పోటీలో రెండోవ స్థానంలో గెలుపోంది అందరిని అబ్బురపరిచాడు.ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో జరిగిన 135 ఇండియా ఓపెన్ నేషనల్ జూనియర్ రైఫిల్ పోటీల్లో తెలంగాణకు చెందిన దాసరి కార్తీక్ రెడ్డి మంచి ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని సాధించారు,50 మీటర్ల ప్రోన్ రైఫిల్ జూనియర్ మెన్ విభాగంలో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ కార్తీక్ రెడ్డి 3వ స్థానం దక్కించుకుని తల్లి దండ్రులకు, తెలంగాణాకు పేరు ప్రతిష్టలు తేవడం పట్ల కోచ్ సందీప్ , పలువురు కార్తీక్ రెడ్డిని అభినందించారు.

# ఇంటర్ బోర్డు ఎత్తివేత కుట్రను ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ఇంటర్ బోర్డు ఎత్తివేత కుట్రను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ యూవజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ వరకు ఒకే విధానం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని దీనిలో భాగంగా ఇంటర్ బోర్డును ఎత్తివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ ప్రక్రియ మొత్తం కూడా కార్పొరేట్ విద్యా సంస్థలకు లాభం చేకూర్చుతుందని ఇప్పటికే కార్పొరేట్ విద్యాసంస్థల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం కూలిపోవడంతో పాటు పట్టణ ప్రాంతాలలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుందని ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవాల్సిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అనాలోచిత నిర్ణయం తీసుకోవడం సముచితం కాదని అన్నారు. ఈ ప్రక్రియ పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్షం నిర్వహించాలని తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. విద్యా కమిషన్ ఏర్పాటు కేవలం నామమాత్రంగా జరిగిందని ఇంతవరకు ఆ కమిషన్ యొక్క కార్యకలాపాలు గాని విధి నిర్వహణ గాని ఎక్కడ కూడా జరగడం లేదని క్షేత్రస్థాయిలో పాఠశాలలో నెలకొన్నటువంటి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** కార్మిక, రైతు, కూలీ వ్యతిరేక విధానాలను అవలంభించే మోడి ప్రభుత్వ మెడలు వంచేందుకే 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని, సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలి నిర్వహించారు. సార్వత్రిక సమ్మెలో కార్మిక, రైతు కూలీలందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా నాయకులు కల్లూరి నగేష్, గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల రామచంద్రం, వృత్తిదారుల సంఘం నాయకులు మల్లేశం పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలో ఇటీవల మరణించిన పలు మృతుల కుటుంబాలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం పరామర్శించారు. అందులో భాగంగా తుర్కపల్లి మండలంలోని పెద్దతండ గ్రామంలో మోతిలాల్, గొల్లగూడెంలో దేశ పాండే బాలయ్య, నాగాయపల్లి తండాలో స్వామి నాయక్, బిల్యా నాయక్ తండాకు చెందిన భూక్య గోవింద్‌లు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, బిఆరెస్ సెక్రటరీ జనరల్ శాగర్ల పరమేశ్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, ఏషబోయిన రాజయ్య, బద్దు నాయక్, నరసింహారెడ్డి, రాజేష్ నాయక్, ఎండి రహమత్ షరీఫ్, బిచ్చు నాయక్, హరి నాయక్, లచ్చిరాం, భాస్కర్, నల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటనను అడ్డుకుంటాం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం రామారం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో తాడిచెట్టు పైనుండి పడి మరణించిన గౌడ కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందాల్సిన రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియాలు అందకపోవడంతో గతంలో ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి నెల రోజుల్లో ఎక్స్‌గ్రేషియాలను అందిస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు ప్రభుత్వం నుండి తాటిచెట్టు పైనుండి పడి మరణించిన గీతాకార్మికులకు ఎక్స్‌గ్రేషియాలను చెల్లించకుడా హామీని మరిచారని ఈ నేపథ్యంలో ఈనెల 14వ తేదిన తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి హాజరుఅవుతున్న సిఎం రేవంత్‌రెడ్డిని గీతా కార్మికులందరం కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సొసైటి అధ్యక్షులు బెల్లంకొండ మల్లయ్యగౌడ్, దశరథగౌడ్, రాములు,స్వామి, నరసయ్య, సతీష్, మల్లయ్య, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# 7న ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణ కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన నియోజకవర్గ ఇంచార్జీ నల్ల శ్రీకాంత్ జాంభవ్ మాట్లాడుతూ జూలై 07వ తేదిన ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా 30 సంవత్సరాల నుండి మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి, సమాజంలో వివిధ ప్రజా సమస్యలపై కొట్లాడి, పరిష్కారం చూపినందున, ఎస్సి వర్గీకరణకు సహకరించిన వారందరికి మద్దతుగా ఉంటామని అన్నారు. జూలై 7న నియోజవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎంఆర్‌పిఎస్ జెండాను ఎగరవేయాలని, వివిధ కుల సంఘాల నాయకుల్ని వేదిక దగ్గరకు ఆహ్వానించి సన్మాన కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ అంగడిపేట మండల అధ్యక్షులు గండు సంజయ్ మాదిగ, సాయిబాబు మాదిగ, నాని, రాజేష్, శివాని, శ్రావణి, మమత, అంజలి, అనూష, మనిషా తదితరులు పాల్గొన్నారు.



# రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో వసతుల కల్పన

**-ఉత్తమ ఫలితాలు సాధించాలి**
**-మరమ్మతులపై నివేదిక అందించాలి**
**-రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించిన కలెక్టర్**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఖమ్మం నగరం దానవాయిగూడెంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల, డా॥ బిఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (బాలికల), కోయచలక క్రాస్ రోడ్డులోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ గురుకులంలో రూ. 1.50 కోట్లతో మంజూరు చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం, వాటర్ ట్యాంకుకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను అందించి నీటి సమస్య రాకుండా పరిష్కరించాలన్నారు.గురుకులంలోని డార్మెంటరీ, టాయిలెట్ బ్లాక్స్ పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో చేపట్టాల్సిన మైనర్ మరమ్మతు పనులపై నివేదిక అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్‌లో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త బస్టాండ్ వద్ద ఉన్న డా॥ బిఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో పది లక్షలతో చేపట్టిన పనులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా రెండు డార్మెంటరీ బ్లాక్‌ల ఏర్పాటు, పై అంతస్తులో మరో ఆరు గదులను నిర్మించేందుకు ప్రతిపాదనలు అందించాలన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదువుకుని ఐఐటి, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని మన జిల్లా నుంచి గొప్ప ఫలితాలు సాధించేలా విద్యార్థులను మోటివేట్ చేయాలన్నారు. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థినిలకు ప్రతి రోజు కొంత సమయం చదువుకు నేవిధంగా, కొంత సమయం క్రీడలకు కేటాయించాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో కోతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలో అవసరమైన గ్రీల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహాత్మ జ్యోతిబా పూలే విద్యా సంస్థల వద్ద స్ట్రీట్ లైట్ సమస్య, త్రాగునీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని, టాయిలెట్ బ్లాక్ మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. కమ్యూనిటి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి స్వరూపరాణి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా॥ పురందర్, ప్రిన్సిపాళ్లు విజయదుర్గ, శైలజ, రాజ్యలక్ష్మి, ఆర్ఎల్‌సి అరుణకుమారి, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తనిఖీ

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు నియోజకవర్గం మానవపాడు మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా డిఎంహెచ్ఓ డా.సిద్ధప్ప ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రజలకు అందుతున్న సేవల గురించి ఇక్కడ ఉన్న డాక్టర్స్‌లను నర్సులను ఆశ కార్యకర్తలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆరోగ్య మహిళా ప్రోగ్రాం ను, బాలింతలకు అందుతున్న సేవలు, ఆరోగ్య కేంద్రంలోనే సాధారణ కాన్పులు అయ్యే విధంగా అవగాహనా కల్పించాలని తెలిపారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీ లకు 102 వాహనంలో సిహెచ్‌లో పరీక్షలు చేయిస్తూ తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. రక్త పరీక్షలు విధిగా చేయించాలని తెలిపారు. వాతావరణ పరిస్థితుల్లో వచ్చే అంటూ రోగాల పై జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహనా కల్పించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎంహెచ్ఓ డా.ఎస్ కే.సిద్ధప్ప, తో పాటు వరలక్ష్మి , డిపిహెచ్ఎన్ , తిరుమల్‌రెడ్డి, నరేందర్ డిఎల్‌వియం డా.హేమమానస, డా.హేమలత, వర్టిన్ జేమ్స్, చంద్రన్న, తిరుమల్‌రావు, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ బోనకల్ :** ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష నాయకులు, ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు అధ్యక్షతన అసంఘటిత కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి కార్మిక, కర్షక విద్యార్థి, యువజన, మహిళ, ప్రభుత్వ, ప్రైవేట్ సంఘాల్లో పనిచేసే సంఘటిత, అసంఘటిత కార్మికులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొంటారని అన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలు అయితే 300మందిలోపు పనిచేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే యధేచ్ఛగా కార్మికులను తొలగించుకునే అవకాశం ఉందన్నారు. కార్మికులు తమ యూనియన్ నాయకత్వాన్ని ఎన్నుకునేందుకు కార్మికులకు గల స్వేచ్ఛపై బిజెపి ప్రభుత్వం ఆంక్షలు విధిస్తుందన్నారు. గత మూడన్నర దశాబ్దాల్లో కేంద్రంలో పాలక వర్గాలు కార్మిక హక్కులపై ఏదో ఒక స్థాయిలో దాడి చేస్తూనే ఉన్నాయని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల పరిరక్షణలో భాగంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు బంధం శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్.ఖాదర్‌బాబా, బంధం గోవర్ధన్, సుధాకర్ దాసరి శ్రీను, అంతోటి ఏసు, రామన సరోజిని, మంద తులసమ్మ, కొంగర భాస్కర్‌రావు, గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** జులై ఏడవ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని బీబీనగర్ మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ ఇటికాల దేవేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం రహదారి బంగ్లాలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994 జులై ఏడవ తేదీన ఏర్పడిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా జండాలు ఎగరవేసి విజయోత్సవాల నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమవారం శంకర్ మాదిగ, పెరుమాళ్ళ అమరేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మద్దూరి నర్సింగరావు, మొగిలిపాక సత్తయ్య, మద్దూర్ జంగయ్య, దేవరకొండ శ్రీనివాస్, మునగాల కృష్ణ పాల్గొన్నారు.

## నేతాజీ ఆటో యూనియన్ అధ్యక్షుడి ఎన్నిక

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మండల కేంద్రంలో శనివారం నేతాజీ యూనియన్ అధ్యక్షుడిగా జివిలికపల్లి నరసింహను ఏకగ్రీవంగా ఆటో యూనియన్ సభ్యులు ఎన్నుకున్నారు. ఆయనను యూనియన్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల పక్షాన నిలబడి అందరికీ అందుబాటులో ఉంటానని నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యక్షులు శిక వెంకటేష్, కార్యదర్శి జనగాం బాలయ్య, సభ్యులు బాల్ద వెంకటేష్, బోళ్ళ నరసింహ, వడ్డెబోయిన వెంకటేష్, శ్రీనివాస్, నాంపల్లి నరసింహ, బొలగాని అశోక్, బొట్ల అశోక్, మల్కయ్య, రాములు, రమేష్, బాలమల్లేష్ పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు ను నల్లగొండ బిజెపి జిల్లా నాయకులు హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వక కలిసి సన్మానం చేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ప్రముఖ న్యాయవాది నూకల నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య,అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు సాగర్ల లింగయ్య, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు దుబ్బాక సాయి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంఖుస్థాపన

**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిధిలోని దోనిపాముల గ్రామానికి మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన 16లక్షల రూపాయల సి సి రోడ్డు నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోము లింగస్వామి , కాంగ్రేస్ నాయకులు పడసనబోయిన యాదయ్య , బొమ్మరగోని యాదయ్య , దాసరి స్వామి , మానుక శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెకు మున్సిపల్ కార్మికుల మద్దతు




**-సమ్మెను జయప్రదం చేయండి**
**-కార్మిక సంఘాల పిలుపు**

**ప్రజాపక్షం/ఖమ్మం :** మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై తొమ్మిదిన జరిగే సార్వత్రిక సమ్మెకు మున్సిపల్ కార్మిక సంఘాలు పూర్తి మద్దతు ప్రకటించాయి. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల జేఏసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నేతలు మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పదేళ్లుగా పారిశ్రామిక వేత్తల ప్రయోజనాల కోసమే మోడీ ప్రభుత్వం పని చేస్తుందని వారు ఆరోపించారు. ఎనిమిది గంటల స్థానే 12 గంటల పని విధానాన్ని తెచ్చేందుకు మోడీ సర్కార్ ప్రయత్నిస్తుంద న్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. సార్వత్రిక సమ్మె రోజు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, మందా వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు కళ్యాణం వెంకటేశ్వర్లు, తుమ్మ విష్ణువర్ధన్, టియుసిఐ నాయకులు జి.రామయ్య, బిఆర్‌టియు నాయకులు ఎండివై పాషా, ఐఎన్‌టియుసి నాయకులు ఎం. జయరాజు తదితరులు ప్రసం గించగా కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నాగమణి, జనక శ్రీను, నర్సింహారావు, సుజాత, హేమలత, సత్తార్ పాల్గొన్నారు.

# బిటెక్ విద్యార్థి ఆత్మహత్య



**ప్రజాపక్షం/ఖమ్మం :** పరీక్షల్లో ఫెయిల్ అవడంతో ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన ముదిగొండ మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే... వల్లాపురం గ్రామానికి చెందిన యశ్వంత్ (19) బిటెక్ మొదటి సంవత్సరం పూర్తి చేశాడు. పరీక్షల అనంతరం కిష్టాపురంలోని అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నాడు. పరీక్షల్లో ఫెయిల్ అయ్యానని తెలిసి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సమ్మెను జయప్రదం చేయండి

**-ఆటో కార్మికులకు జెఎసి పిలుపు**




**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జులై తొమ్మిదిన జరిగే సార్వత్రిక సమ్మెలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని జేఏసి నేతలు పిలుపునిచ్చారు. మోడీ సర్కార్ అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిర సిస్తూ సమ్మె జరుగుతుందని జేఏసి నేతలు తెలిపారు. పదేళ్ల జైలు శిక్ష, ఏడు లక్షల జరిమానా విధించే భారత న్యాయ సంహితలోని సెక్షన్ 106/1/2లను రద్దు చేయాలని జేఏసి నేతలు డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐ టియుసి ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు పేరబోయిన మోహన్‌రావు, జాకీర్, సిఐ టియు నాయకులు జిల్లా ఉపేందర్, రాందాస్, టిఎన్‌టియుసి నాయకులు రవీందర్, టియుసిఐ నాయకులు శ్రీను, లక్ష్మి నారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌ఒలకు శిక్షణ తరగతులు : ఆర్‌డిఒ



**ప్రజాపక్షం/పెనుబల్లిః** రాబోవు స్థానిక ఎన్నికలకు అధికారులు సమా యత్తమవుతున్నారు. ఎన్నికల పట్ల నిర్వర్తించవలసిన బాధ్యతలను, నియమ నిబంధనల గురించి బూతు స్థాయి అధికారులు (బిఎల్‌ఒ) లకు శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం పెను బల్లి రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఆర్డీవో రాజేందర్ హాజరై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఫామ్ 6,7, 8 లను ఎలా ఉపయోగిం చాలో వివరించారు. బూతు స్థాయిలో ఓటర్ల జాబితాలు పరిశీలించి చేర్పులను, తొలగింపులను 6,7,8, ఫామ్ లను వినియోగించాలని తెలి పారు. అదే విధంగా మరణించే వారి జాబితాను తొలగించే క్రమంలో సంబంధికుల సమాచార పత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. బూతు స్థాయి అధికారుల నుండి పై అధికారుల వరకు ఇటువంటి తప్పుడు నివేదికలను పొందుపరిస్తే ఎన్నికల నిర్వహణ చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. బిఎల్‌వోలు భార్యాభర్తలు వేరువేరు చోట్ల ఓటు హక్కు కలిగి ఉంటే ఒకే బూతులోఓటు ఉండే లా బాధ్యతలు నిర్వహిస్తా రని అన్నారు. బిఎల్వోలను నియోజకవర్గస్థాయి ఎన్నికల రిటర్నింగ్ అధికారి నియమిస్తారని తెలిపారు. అధికారుల సూచనలను సలహా లను, నియమ నిబంధనలను అనుసరించి బి ఎల్ వోలు బాధ్యతలు నిర్వర్తించాలని ఆర్డీవో రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో తహసి ల్దార్ సూర్యనారాయణమూర్తి, ఆర్ఐ భాస్కర్ పాల్గొన్నారు.

# 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ప్రధాని మోడీ అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న నిర్వ హించనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని రామి శెట్టి పుల్లయ్య భవన్ నందు అఖిలపక్ష సమావేశం నిర్వహించగా సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం నిధులు తగ్గింపు సెక్యులర్ రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని తెచ్చేందుకు ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి అమలు చేయాలని చూస్తుందన్నారు. వాటి వలన ప్రజలకు జరిగే నష్టాలకు వ్యతిరేకంగా 9న నిర్వహిస్తున్న సమ్మెలో అన్ని పార్టీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు కడియం శ్రీనివాసరావు, మెట్టు కృష్ణ, సిపిఎం నాయకులు సగుర్తి సంజీవరావు, గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నాగులవంచ వెంకట్రామయ్య, దూదిగం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి




**ప్రజాపక్షం/వైరాః** విద్యార్థులు విద్యార్థి దశలోనే విలువలతో కూడిన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవా లని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర విశ్వవిద్యా లయం గీత అన్నారు. వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీనజ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నవీనజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ ఇంటర్ విద్యా మండలి ఈ మధ్యకాలంలో విద్యార్థుల యొక్క మానసిక వికాసానికి, వెల్‌నెస్ హార్ట్‌ఫుల్ నెస్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిత్వ వికా సంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపదేశకుల గీత మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి విలువలు గురించి తెలుసుకోవాలని విద్యార్థి దశలో మంచి క్రమశిక్షణతో చదివతే భవిష్యత్తు జీవితం చాలా సంతోషంగా గడపవచ్చని తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకొని ముందు పోవాలని తెలి పారు. అంకితభావంతో విద్యార్థులు చదువు కోవాలని తెలిపారు. నేర్చుకోవాలని తప నతో చదవాలని తెలిపారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని తెలిపారు. అధ్యాపకులు చెప్పేటప్పుడు విద్యార్థులు శ్రద్ధగా వినాలని విజ్ఞప్తి చేశారు. మనల్ని మనం గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్‌లు స్వప్న, ఎన్.ప్రసాద్‌బాబు, సుధా కర్, సర్వేశ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన జమలాపురం పాఠశాల విద్యార్థి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధి లోని జమలాపురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో మండల మొదటి స్థానం సాధించిన జమలాపురం గ్రామానికి చెం దిన పాముల వరుణ్‌సందేశ్ బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించారని హెచ్‌ఎం నాగులవంచ జ్యోతి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రిబుల్ ఐటిలో సీటు సాధించడం పాఠశాలకు, గ్రామానికి గర్వంగా ఉందన్నారు. ఉత్తమ భోధనతో పాటు విద్యార్థులు ఎలా ఉండాలి అనే దానిపై దిశా నిర్దేశం చేసే పాఠశాల ఉపాధ్యాయుల సార థ్యంలో చక్కటి క్రమశిక్షణతో పట్టుదలతో శ్రమంచి పబ్లిక్ పరీక్షల్లో ఎర్రుపాలెం మండల టాప ర్‌గా నిలిచాడని అన్నారు. ట్రిపుల్ ఐఐటి బాసరలో సీటు సాధించిన వరుణ్‌సందేష్‌ను జమలా పురం ఆలయ మాజీ ఈఓ అల్లూరి విష్ణుమూర్తి, ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు ముల్పూరు శ్రీనివాసరావు, లక్కిరెడ్డి నారాయణరెడ్డి, లక్ష్మ ణరావు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభి నందించారు.

# ఏరియా అధికారిని కలిసిన మజ్దూర్ యూనియన్

**కార్మికుల సమస్యలపై చర్చించిన ఖాజా బాబా**

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** భద్రాచలం రోడ్ రైల్వే ఏరియా లోఅ ధికారిగా రాజేంద్ర బాబు ను సౌత్ సెంట్రల్ రైల్వే చీప్ పర్సనల్ అధి కారి నియమించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయనను రైల్వే మద్దూర్ యూనియన్ డివిజనల్ ప్రెసిడెంట్ కాజా బాబా, కొత్తగూడెం రైల్వే స్టేషన్ నందు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనం తరం ఆయనను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖాజా బాబా మాట్లాడుతూ, బిడిసిఆర్ సెక్షన్ నందు పనిచేస్తున్న కార్మికుల పక్షాన అనేక సమస్యలను రాజేంద్ర బాబు ముందు ఉంచారు. సానుకూలంగా స్పందించిన ఆయన వెను వెంటనే కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తాన ని చెప్పారు. ఈ



కార్యక్రమంలో అధికారులు, ఏరియా ఇన్స్పెక్టర్ పాషా, సిగ్నల్ అధికారి మునయ్య, టిఆర్డి వీరన్న,మజ్దూర్ యూనియన్ నాయకులు, బసవరీ పుల్లయ్య, ఓం కుమార్, శంకర్, లక్ష్మణ్, మురళి, సరోజ్ కుమార్, అరుణ్, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/పాల్వంచ : కార్మికుల హక్కులు కాపాడాలని, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలంటూ ఈ నెల 9వ, తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు, జాతీయ సమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం అన్నారు. శనివారం స్థానిక సిఆర్ భవన్‌లో ఏఐటియుసి రాష్ట్ర నాయకులు బండి నాగేశ్వర రావు అధ్యక్షతన కార్మిక, రైతు సంఘాల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా మాట్లాడుతూ...పోరాటాలతో సాధించుకొన్న కార్మికుల హక్కులను కాలరాసే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను కేంౖ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల పని భద్రత కల్పించాలన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు పెంచాలని, పాలక ప్రభుత్వాలు కార్మికుల రక్షణకై వారికి అనుకూలంగా చట్టాలను తీసుకొచ్చి అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఈ నెల 9వ, తేదీన జరుపతలపెట్టి దేశ వ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు, రైతులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు జలీల్, సిఐటియు జిల్లా నాయకులు దొడ్డా రవికుమార్, టియుసిఐ జిల్లా నాయకులు వేల్పుల రమేష్‌లు, ఏఐటియుసి జిల్లా నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, నరహరి నాగేశ్వరరావు, శనిగారపు శ్రీనివాస్, వై. వెంకటరామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు నిమ్మల రాంబాబు, వేములపల్లి శ్రీనివాస్, క్రిష్ణ, అల్లి వెంకటేశ్వర్లు, మేక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 'సీతారామ'తో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం



ప్రజాపక్షం/కల్లూరు: సీతారామ ప్రాజెక్టుతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారబోతుందని గృహ నిర్మాణ శాఖ చైర్మన్ మువ్వా విజయ బాబు తెలిపారు. నిలిచిపోయిన సీతారామ ప్రాజెక్టు ను పాత బిల్లులను చెల్లించి నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నామని అన్నారు. కల్లూరు మండలం లింగాల గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వచ్చే సీజన్ కల్లా సీతారామ ప్రాజెక్టు పూర్తవుతుందని, ప్రతి ఎకరాకు నీరు అందించి రైతుల కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని వివరించారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న నీటిపారుదల శాఖ ఎత్తిపోతల పథకాలను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు రాష్ట్రంగా మార్చి వెళ్లిందని కాంగ్రెస్ ప్రభుత్వం దానిని మార్చివేసి రైతుల కలలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు. అనంతరం లింగాలలోని కాలు ఆపరేషన్ అయిన మంగపతిని అదేవిధంగా చెన్నూరులో చంటి కుటుంబంలో అనారోగ్యంతో ఉన్న వారిని రావికంపాడు లో ఉన్న ఉపేంద్ర కుటుంబాన్ని పరామర్శించి పలకరింపులు చేశారు. ఆయన వెంట జనార్ధన్, చంటి, ఉపేంద్ర, బొజ్జ లోకేష్, కట్ట గోపాలరావు, మాజీ సర్పంచ్ పసుమర్తి మోహన్ రావు లతోపాటు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# ప్రైవేట్ డ్రైవర్స్‌కు సిఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు పంపిణీ



ప్రజాపక్షం /కొత్తగూడెం టౌన్ : సింగరేణిలో పని చేస్తున్న కన్వీయన్స్ డ్రైవర్లకు శనివారం నాడు .కొత్తగూడెం ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో ట్రాన్స్పోర్ట్ జిఎం ఎం రామనాథం ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబల్యు కిష్టాపర్ ల చేతుల మీదగా మొట్టమొదటిగా సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఇటీవలనే నూతనంగా ట్రాన్స్పోర్ట్ జనరల్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం రామనాథం కన్వీయన్స్ డ్రైవర్స్ ఫ్లవర్ బొకే ఇచ్చి సత్కరించారు. అనంతరం అధికారులు,యూనియన్ నాయకులు కలసి కార్పొరేటు ప్రైవేట్ కన్వేయన్స్ డ్రైవర్లకు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణిలో 2022 నుండి సీఎంపిఎఫ్ ప్రైవేటు డ్రైవర్లకు ప్రారంభమైనదని దానికి సంబంధించిన 2022 23 మార్చి వరకు కటింగ్ అయిన పిఎఫ్ నగదు వివరాలను నమోదు చేశారని, అతి కొద్ది రోజులలో 2023 24 సంవత్సరం కి సంబంధించినవి తెలియజేస్తారని, 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు సీఎంపిఎఫ్ ఆన్లైన్లో అప్డేట్స్ చూసుకోవాలని సూచించారు. ప్రతి డ్రైవర్ సీఎంపిఎఫ్ నగదును తమ భవిష్యత్తు అవసరాల కోసం ఉపయోగించుకొని, సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.సీఎంపిఎఫ్ పాస్ బుక్కులు ఇప్పించడానికి కృషి చేసిన ఏఐటీయూసీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామసేసయ్య , నాగరాజు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జె.మధుకుమార్, నాగిరెడ్డి నరసింహారావు, రవి, పవన్, లోకేష్, ముత్తర్ రామస్వామి, రామానుజం నరేష్, లక్ష్మీనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతలను విస్మరించొద్దు

**- నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి**

ప్రజాపక్షం/పాల్వంచ : అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ ఆపరేషన్ డైరెక్టర్ టి. మధుసూధన్ అన్నారు. స్థానిక జెన్‌కో ట్రైనింగ్ సెంటర్‌లో జిల్లా విద్యుత్ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా నెలవారీ విద్యుత్ సరఫరా, తలెత్తుతున్న అవాంతరాలను అధిగమించటానికి అధికారులు తీసుకొంటున్న చర్యలు, విద్యుత్ నియంత్రికల నిర్వాహణ, నూతన విద్యుత్ లైన్‌లు, నియంత్రికల నిర్మాణం, సబ్ స్టేషన్‌ల, ప్రమాదాలు, నివారణకై తీసుకొంటున్న చర్యలు, వినియోగ దారులు, రైతులకు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ... పూర్తి రక్షణ పరికరాలు, వాటి ఉపయోగాలను సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బంది ఎట్టి పరిస్థితిలోనైనా సేఫ్ కిట్‌తో విధులు నిర్వహించి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. గృహ, పారిశ్రామిక, వ్యవసాయ కనెక్షన్‌లు వినియోగదారులు కోరిన వెంటనే పరిశీలించి సేవలను అందించాలన్నారు. అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి వినియోగ దారులకు నాణ్యమైన సేవలను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, జిల్లా సూపరింటెంట్ ఇంజనీర్ మహేందర్, కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ డిఈలు, ఏఈలు, జిల్లా అకౌంట్స్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో మారిన ఫోన్ నెంబర్లు

ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచ సబ్ డివిజన్ పరిధిలో గల విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి నూతన ఫోన్ నెబంర్లు కేటాయించామని ఆ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్వంచ డివిజనల్ ఇంజనీర్ (డిఈ) 871248549, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ 8712485951, పాల్వంచ టౌన్ 1వ, సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ 871248952, గాంధీనగర్, శ్రీనగర్, అయ్యప్పనగర్, గొల్లగూడెం, ఒడ్డుగూడెం, గోవర్ధనగిరి కాలనీ, శ్రీనివాస కాలని, కుంటినాగులగూడెం, పేట చెరువు, గుడిపాడు గ్రామాలకు చెందిన ఒకటవ లైన్ ఇన్స్‌పెక్టర్ 8712485954, నవభారత్, శేఖరం బంజర, మంచికంటి నగర్, ఎర్రగుంట, జగ్గుతండా, సోనియా నగర్, కేసిఆర్ నగర్, పాలకొయ్య తండా, రాజీవ్ నగర్ కు చెందిన రెండవ లైన్ ఇన్స్‌పెక్టర్ 8712485955, గట్టాయిగూడెం, సీతారామ పట్నం, కరకవాగు, గాజులగూడెం ఒకటవ లైన్ మెన్ ఫోన్ నెంబర్ 8712485956, పాత పాల్వంచ, సంజయ్ నగర్, జ్యోతి నగర్, ఇండస్ట్రియల్ ప్రాంతం, బంగారుజాల రెండవ లైన్ మెన్ 8712485957, పాల్వంచ టౌన్ రెండవ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ 8712485962, మార్కెట్, బొల్లోరిగూడెం, కాంట్రాక్టర్స్ కాలని, బాపూజి నగర్, బస్ స్టాండ్ ఏరియా, రాహుల్‌గాంధీ నగర్, ఇందిరా కాలని, హమాలి కాలనీల ఒకటవ లైన్ ఇన్స్‌పెక్టర్ 8712485963, నెహ్రూనగర్, శివనగర్, జయమ్మ కాలనీ, వికలాంగుల కాలని, తెలంగాణ నగర్, వెంకటేశ్వర హిల్స్ కాలని, వనమా కాలని, వెంగళరావు కాలని, ప్రశాంత్ కాలనీ రెండవ లైన్ ఇన్స్‌పెక్టర్ 8712485964 అను ఫోన్ నెంబర్‌లు నూతనంగా కేటాయించామని కావునా ప్రజలు సహకరించాలని కోరారు.

# మమత కుటుంబానికి బియ్యం వితరణ



ప్రజాపక్షం/కారేపల్లి: మండల పరిధిలోని అప్పయిగూడెం పంచాయితీ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు పులసం భద్రం సతీమణి పులసం మమత(42) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న వైరా మాజీ ఎంఎల్‌ఏ లావుడియా రాములు నాయక్ వారి కుటుంబానికి అండగా 50కేజీల బియ్యంను స్థానిక నాయకులు అజ్మీర వీరన్న చేతుల మీదుగా అందించారు. అదే విధంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు పులసం లక్ష్మయ్య, పులసం సంపత్, బాలకృష్ణ, వట్టం భద్రయ్య, నాలి నాగేందర్, జర్పుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం



ప్రజాపక్షం/సత్తుపల్లి: బిజేపి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న రామచంద్రరావు సారధ్యంలో, తెలంగాణలో బాజాపా అధికారం చేపట్టడం ఖాయమని పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు అన్నారు. నూతన అధ్యక్షుడు రామచందర్ రావును నంబూరి శుక్రవారం హైద్రాబాద్ లో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యావంతుడు, సీనియర్ అడ్వకేట్, విద్యాభ్యాసం నుంచి ఆర్ఎస్ఎస్ భావజాలంతో పెరిగి బిజెపి పార్టీలో కిందిస్థాయి నుంచి ఎదిగి, నేడు రాష్ట్ర అధ్యక్షుడి పదవి సాధించిన రామచంద్ర రావుకి సత్తుపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ తరఫున, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు బాజాపా నాయకులు. సత్తుపల్లి నియోజకవర్గ వేంసూరు మండలం వెంకటాపురం అల్లుడైనటువంటి రామచంద్ర రావుకి సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలతో అభినవభావ సంబంబముందన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరం రాజు, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, వేంసూరు మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతీ పల్లెలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి

ప్రజాపక్షం/పినపాక: జులై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలని, మాదిగ అమరులను స్మరించుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు. శనివారం పినపాక మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి , జానంపేట గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకష్ణ మాదిగ నేతత్వంలో ఎమ్మార్పీఎస్ చేసిన 30ఏళ్ల పోరాటం విజయం సాధించిందని, ఈ సందర్భంగా జులై 7న రాబోతున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా ఊరూరా పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి ప్రతి గ్రామంలో సంబరాలు నిర్వహించుకోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు సంక్రమించిన 9% రిజర్వేషన్లను ఉపయోగించుకొని విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చోట్ల ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధవీకరణ పత్రాలు ఇవ్వకుండా మాదిగలను ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూలై 7 న ప్రతి గ్రామంలో దండోరా జెండాను ఆవిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వరికిల్ల వీర్రాజు, గ్రామ నాయకులు, వరికిళ్ల లాలయ్య, వరికిల్ల కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.